# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 359 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.03.05.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజిక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జీలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్ 2025




**హైదరాబాద్, నివాస్ న్యూస్ మే 02**

హైదరాబాదులో జరగనున్న మిస్ వరల్డ్ 2025 పోటీల ఏర్పాట్లను సమీక్షించేందుకు లండన్ లోని మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈవో, చైర్ పర్సన్ జూలియా ఈవేలిన్ మోర్లి నేడు ఉదయం హైదరాబాద్ కు చేరుకున్నారు. నేడు ఉదయం శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు చేరుకున్న జూలియా మోర్లీకి సాంప్రదాయపద్ధంగా ఘన స్వాగతం పలికారు. ఈ మిస్ వరల్డ్ పోటీల నిర్వహణపై జరుగుతున్న ఏర్పాట్లు, మిస్ వరల్డ్ కాంటెండర్స్ పర్యటించే వివిధ ప్రాంతాలలో చేపట్టిన ఏర్పాటు, వివిధ ఈవెంట్లకు సంబంధించిన అంశాలపై జూలియా మోర్లి సంబంధిత ఏజెన్సీలు, వివిధ విభాగాలతో సమీక్షిస్తారు

## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 02**

సీఎం రేవంత్ రెడ్డి, ఇవ్వాళ ఢిల్లీ కి వెళ్లనున్నారు. సాయంత్రం ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరగనుంది. దీనికి హాజరయ్యేందుకు గాను సీఎం రేవంత్ రెడ్డి, ఈరోజు ఉదయం ఢిల్లీకి పయనం కానున్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఏఐసీసీ నాయకులతో పాటు, అన్ని రాష్ట్రాల ముఖ్య కాంగ్రెస్ నేతలు హాజరుకానున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కులగణనపై ఈ సమావేశం లో ప్రధానంగా చర్చించను న్నట్టు సమాచారం.

## తెలుగులో మోదీ ప్రసంగం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 2**

ఏపీరాజధాని అమరావతి పనుల పునఃప్రారంభ సభలో ప్రధాని మోదీ తెలుగులో తన ప్రసంగం ప్రారంభించారు. 'తల్లి దుర్గాభవాని కొలువైన పుణ్యభూమిపై మీ అందరినీ కలవడం నాకు ఆనందంగా ఉంది' అంటూ మోదీ స్పీచ్ కొనసాగించారు.

## ఈ నెల 6న అనురాగ్ యూనివర్సిటీ ప్రవేశ పరిక్ష




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

పోచారం, మే2 : పోచారం మున్సిపాలిటీ వెంకటాపురంలోని అనురాగ్ యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష ఈనెల 6న నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ అడ్మిషన్ డైరెక్టర్ డాక్టర్ మహిపతి శ్రీనివాస్‌రావు తెలిపారు. ఎలాంటి రుసుము లేకుండా పూర్తిగా ఉచితంగా యూనివర్సిటీ ఈ పరిక్షను నిర్వహిస్తుందని అన్నారు. ఈ పరీక్షలకు ఇంటర్మీడియట్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులని మహిపతి శ్రీనివాస్‌రావు తెలిపారు. ఈ పరీక్షల్లో అర్హత సాధించిన విద్యార్థులకు మే 11న స్కాలర్‌షిప్ పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు అనురాగ్ యూనివర్సిటీలో ఈ పరీక్ష ప్రారంభం అవుతుందని వివరించారు. స్కాలర్‌షిప్ పరీక్షలో పొందిన ర్యాంకుల ఆధారంగా 1 నుంచి 10 వరకు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు 100 శాతం ,11నుంచి 25 శాతం ర్యాంకులు సాధించిన విద్యార్థులకు 50శాతం, 26నుంచి 100 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు 25 శాతం స్కాలర్‌షిప్‌లను యూన్నివర్సిటీ అందిస్తుందని శ్రీనివాస్‌రావు తెలిపారు. విద్యార్థులు స్కాలర్‌షిప్ పరీక్షను సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని సూచించారు.

## విద్యార్థులు చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి.

అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి కష్టంతో ఇష్టపడి చదవాలి.

విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ. చూపాలి మంత్రి సీతక్క







ములుగు నివాస్ న్యూస్ మే 2 రాష్ట్ర పచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిప్రతి విద్యార్థి శాఖ మంత్రి సీతక్క రాష్ట్రంలో విద్య వైద్యాన్ని అనుకున్న స్థాయిలో అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు విద్యతో పాటు సంస్కారం నేర్చుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రతి వ్యక్తి అనుకున్న లక్ష్యాలను ఛేదించడానికి కష్టంతో ఇష్టపడి విద్యను అభసించాలని అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ ఇంటర్మీడియట్, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడంతో గిరిజన విద్యార్థుల అభినందన సభ ఐ టి డి పి ఓ చిత్ర మిశ్రా అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమాశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలోనే ములుగు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని, పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఎనిమిదవ స్థానంలో నిలవడం సంతోషకరమైన విషయమైనప్పటికీ రానున్న పరీక్షలలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలని కోరారు. ఉన్నత చదువులు చదివిన విద్యార్థిని, విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందినప్పటికీ గిరిజన ప్రాంతాలలో నిరక్షరాస్యత రూపొందించి అక్షరాస్యత పెంపొందించడానికి కృషి చేయాలని అన్నారు. పట్టుదలతో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. రానున్న విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రాష్ట్రంలో విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు సైతం తాము సాధించే విద్యను ఎంచుకోవాలని, ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా వారికి ప్రత్యేకంగా స్కాలర్షిప్ లు అందిస్తున్నామని వివరించారు. ఎంత చదివినా విద్యార్థిని విద్యార్థులు ఆత్మగౌరవం, ఇతరులను గౌరవించడం నేర్చుకోవాలని, ప్రతి విద్యార్థి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యని అభ్యసించాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తప్ప దారి పట్టకుండా ప్రతి విద్యార్థి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యను అభ్యసించాలని, జిల్లాలో గిరిజన గిరిజన ప్రాంతాలలో విద్యను బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకునే ముందు పోతున్నామని తెలిపారు. చదువుకు ఎప్పటికీ ముగింపు ఉండదని దానికి నిదర్శనమే ప్రస్తుత మంత్రి సీతక్క డబుల్ పి హెచ్ డి చేయడం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జీవితంలో పదిమందికి ఉపయోగపడేలా ప్రతి విద్యార్థి పనిచేయాలని, తాను సైతం పేదరికం నుండే వచ్చి నేడు కలెక్టర్ గా కొనసాగుతున్నానని వివరించారు. రానున్న భావితరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా విద్యార్థులు నిలవాలని కోరారు. ముందుగా జిల్లాలోని తాడ్వాయి, జగ్గన్నపేట ఆశ్రమ జూనియర్ కళాశాలలో 22 మంది లెక్చరర్స్ కు గత మూడు సంవత్సరాల నుండి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న దృశ్య మంత్రి ప్రత్యేక చొరవ చూపి పెండింగ్ జీతాన్ని ఇప్పించినందుకు గాను కృతజ్ఞతగా మంత్రి సీతక్కను లెక్చర్లు సన్మానించారు. అనంతరం జిల్లాలోని ఆశ్రమ పాఠశాల హాస్టల్ లలో విద్యనభ్యసించి 541 మార్కులు పొంది టాపర్లుగా నిలిచిన 12 విద్యార్థిని విద్యార్థులకు మంత్రి శాలువాతో సన్మానించారు ఐటీడీఏ పరిధిలో డ్రైవర్ ఎంపవర్మెంట్ స్కీమ్ లో భాగంగా దరఖాస్తు చేసుకున్న 9 మంది గిరిజన యువతకు డ్రైవింగ్ ట్రైనింగ్ ఇచ్చి లైట్ మోటార్ వెహికల్ లెర్నింగ్ లైసెన్స్ మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, డి డి పోచం, ఎస్ ఓ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, లెక్చర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు అమరావతిలో పర్యటించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

**అమరావతి నివాస్ న్యూస్ మే 02**



కూటమి సర్కార్ ప్రతిష్టా త్మకంగా తీసుకున్న రాజధాని అమరావతి రీలాంచ్ కార్యక్రమానికి సర్వం సిద్ధమైంది.. నేడు ఏపీ రాజధాని అమరావతి రీలాంచ్ కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరవు తున్నారు. ఈరోజు మధ్యాహ్నం మూడున్నరకు అమరావతికి చేరుకోనున్న మోడీ.. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల అనంతరం బహిరంగసభలో ప్రసంగిస్తా రు. మోడీ సభకు 5 లక్షల మంది జనం వస్తారని అంచనా వేస్తున్నారు కూటమి నేతలు.. ప్రధాని మోడీ ఏపీ పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఏపీ ప్రభుత్వం.. భారీగా ఏర్పాట్లుచేసింది. సభ కోసం 3 వేదికలను సిద్ధం చేశారు. ప్రధాన వేదికపై పీఎం మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా మొత్తం 14 మంది కూర్చుంటారు. అమరావతి చరిత్ర, సాంస్కృతిక ప్రాధాన్యం, నిర్మాణ ప్రణాళిక, భవిష్యత్ కార్యాచరణ, భూసమీకరణ విధానం వంటి అంశాల్ని మోడీకి వివరించేందుకు%% మెయిన్ డయాస్ వెనకవైపు అమరావతి పెవిలియన్ ఏర్పాటు చేశారు. శాశ్వత హైకోర్టు, సెక్రటేరి యట్, అసెంబ్లీ భవనాలు, న్యాయమూర్తుల నివాస సముదాయాలు, ఎమ్మెల్యే లు, మంత్రులు, ఆలిండి యా సర్వీసెస్ అధికారుల గృహ సముదాయం నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు. రాజధాని ప్రాజెక్టు లతో పాటు రాష్ట్రానికి సంబంధించి పెద్ద ఎత్తున కేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థా పనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ప్రధాని మోడీ పర్యటనపై ఏపీ మంత్రుల కమిటీ సమావేశం అయ్యింది. మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, నాదెండ్ల, కొల్లు రవీంద్ర ఏర్పాట్లు, భద్రత, ప్రజలకు కల్పించే సౌకర్యాలపై చర్చించారు. సభా ప్రాంగాణాన్ని ఇన్‌చార్జ్ డీజీపీ హరీష్ గుప్తా పరిశీలించారు. భద్రత ఏర్పాట్లపై ఆరా తీశారు. ప్రధాని మోడీ సభ, అమరా వతి రీ లాంచ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మంత్రులు, అధికారులు అందరూ కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తున్న మన్నారు. సుమారు 5 లక్షల మంది మోడీ సభకు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రజలు సభకు చేరుకునేలా 11 మార్గాలను సిద్ధం చేశారు. 11 చోట్ల పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశారు. మరోవైపు ప్రధాని మోడీ భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల పరిధిలో భారీ వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు. గన్నవరం విమానాశ్రయం పరిధిలో ఎవరైనా డ్రోన్లు, నల్ల బెలూన్స్ ఎగరేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కృష్ణా జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# ఆంధ్రప్రదేశ్ ఒక నగరం కాదు ఒక శక్తిప్రధాని నరేంద్ర మోడీ

**అమరాతి నివాస్ న్యూస్ మే 02**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునర్నిర్మాణ ప్రారంభపనులకు ప్రధాని నరేంద్ర మోడీ, శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా అమరావతిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించిన ప్రధాని నరేంద్ర మోడీ, చాలా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అమరావతి ఒక నగరం కాదు ఒక శక్తి అని మోడీ అన్నారు... తెలుగు లో ప్రసంగాన్ని ప్రారంభించిన నరేంద్ర మోడీ అమరావతి స్వప్నం సహకారం అవుతుంది చరిత్రక పరంపర ప్రగతి రెండు కలిసి పయనిస్తున్నట్లు కనిపిస్తుంది ఒక కొత్త అమరావతి కొత్త ఆంధ్రప్ర దేశ్, రూపు దాల్చుతుంది అన్నారు. దుర్గ భవాని కొలువున్న భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మరో మహోన్నత ఘట్టం ఆవిష్కృతం అవుతోంది.. ఆంధ్రుల కల సాకారం కాబోతోంది. ఐదు కోట్లమంది ఆంధ్రుల ఆశగా, ఆకాంక్షగా ఉన్న అమరా వతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ వేడకకు అంతా సిద్ధమైంది. అన్నారు.

పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాంప్రధాని మోదీ

పోలవరం ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పూర్తి చేస్తాం. ఒకప్పుడు ఏపీ, తెలంగాణకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్ల లోపే ఉండేది. ఇప్పుడు ఒక్క ఏపీకే రూ. 9000 కోట్ల రైల్వే నిధులు కేటాయిం చాం. ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదల వుతుంది. రైల్వే ప్రాజెక్టుల తో రాష్ట్రాల మధ్య అను సంధానం పెరుగుతుంది. ఇది ఆర్థిక, పర్యాటక అభివృద్ధికి దోహదం చేస్తుంది' అని ప్రధాని మోదీ అన్నారు.

అంతరిక్ష కార్యక్రమాల్లో ఏపీకి మరింత ప్రాధాన్యం ప్రధాని మోదీ

దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్.. భారత అంతరిక్ష ప్రయోగాలకు కేంద్రంగా ఉంది. శ్రీహరికోట కోట నుంచి జరిగే ప్రతి రాకెట్ ప్రయోగం.. యావత్ దేశవాసులను ఉత్తేజం కలిగిస్తోంది. నాగాయ లంకలో డీఆర్డీవో మిస్సైల్ టెస్టింగ్ కేంద్రం ఏర్పాటు చేసుకోబోతున్నాం. ఇది భారత రక్షణ, పరిశోధన రంగానికి మరింత ఊతమిస్తుంది.

చంద్రబాబు నాయుడికే సాధ్యం: ప్రధాని మోదీ

ఇవి కేవలం శంకుస్థాపనలు కాదు. ఆంధ్రప్రదేశ్ ప్రగతికి, వికసిత్ భారత్‌కు నిదర్శనాలు. ఒక స్వప్నం సాకారం అవుతుందనే విషయం కళ్లముందు కనిపిస్తోంది. ఒక ఉత్తమమైన పనిని ప్రారంభించాలన్నా, దాన్ని మెరుగ్గా, వేగంగా పూర్తిచేయాలన్నా.. దేశంలో ఒక చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యం' అని నరేంద్ర మోదీ అన్నారు. దుర్గా భవానీ కొలువైన పుణ్యభూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది అంటూ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు మోదీ.

రూ.58,000 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన మోదీ



రాజధాని పనులతో పాటు రూ.58,000 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. అమరావతి సభావేదిక నుంచే శంకుస్థాపన చేశారు. వీటిలో రూ.49,040 కోట్ల విలువైన అభివృద్ధి పనులను రాజధాని అమరావతిలో చేపడతారు. రూ. 8 వేల కోట్ల విలువైన కేంద్ర ప్రాజెక్టులకు కూడా ఈ సందర్భంగా ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. మొత్తం 18 ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.

అమరావతికి మోదీ ఆశీస్సులు కావాలి చంద్రబాబు నాయుడు

ఒక్క అమరావతిని మాత్రమే కాక అన్నిజిల్లాలను అభివృద్ధి చేస్తాం. మోదీ సూచనల మేరకు ఏపీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాము. విశాఖకు రైల్వే జోన్ వచ్చింది. దానికి కూడా కేంద్రానికి ప్రత్యేక ధన్యవాదాలు. సీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తాం. కడపలో స్టీల్ ప్లాంట్ వస్తుంది. భోగాపురం విమా నాశ్రయాన్ని త్వరలోనే ప్రారంభిస్తాం. బిట్స్ పిలానీ వంటి సంస్థలు మన రాష్ట్రానికి రావడానికి ఆసక్తి చూపుతున్నాయి అని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

# సముద్ర జల రవాణాలో సరికొత్త అధ్యాయం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

తిరువనంతపురం : తిరువనంతపురం సమీపంలోని విళింజమ్ అంతర్జాతీయ సీ పోర్ట్ మొదటి దశను ప్రధాని నరేంద్ర మోడీ అధికారికంగా ప్రారంభించారు. రూ.8,867 కోట్ల వ్యయంతో శుక్రవారం ప్రారంభించిన ఈ ప్రాజెక్టు ఆర్థిక సుస్థిరతకు 'కొత్త శకం చిహ్నం' గా ప్రధాని అభివర్ణించారు. కేరళ అభివృద్ధి ద్వారా భారతదేశం పురోగమిస్తుందని వ్యాఖ్యానించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్, అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదాని, ఎంపి శశి థరూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశానికి సంబంధించి 75శాతం షిప్‌మెంట్‌లు విదేశీ పోర్టుల ద్వారా జరుగుతున్నాయని అన్నారు. విళింజమ్ పోర్టును ప్రారంభించడం, దేశీయ ఓడరేవుల మౌలిక వసతులను బలోపేతం చేయడంతో విదేశాలకు తరలిపోతున్న ఆదాయం ఇకపై భారత్‌కే తిరిగి వస్తుందన్నారు. విళింజం పోర్టు ప్రాజెక్టుతో గణనీయమైన ఉపాధి అవకాశాలు సృష్టించబడతాయన్నారు. కేరళ ప్రజల నిబద్ధత, అంకిత భావంతో అంతర్జాతీయ సముద్ర జల రవాణాలో భారత్ అగ్రగామిగా కొనసాగుతుందన్నారు. అందరం కలిసి అభివృద్ధి చెందిన, సంపద్వంతమైన కేరళను నిర్మించగలమన్నారు.

అభివృద్ధి అవకాశాలకు గేట్ వే : కేరళ సిఎం పినరయి విజయన్




విళింజమ్ పోర్ట్‌ను కేరళ రాష్ట్ర కలల ప్రాజెక్టుగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అభివర్ణించారు. ఇది కేవలం పోర్ట్ గేట్ ప్రారంభం కాదు, మూడవ సహస్రాబ్ది అభివృద్ధి అవకాశాలను ఒడిసి పట్టేందుకు భారత్‌కు మహత్తరమైన గేట్‌వే వంటిదని అభివర్ణించారు. భారతదేశాన్ని అంతర్జాతీయ సముద్ర వాణిజ్య లాజిస్టిక్స్ మ్యాప్‌తో అనుసంధానించే గొప్ప ప్రయత్నమని అన్నారు. దేశ చరిత్రలో మరుగున పడిన విళింజమ్‌ను తిరిగి వెలుగులోకి తెచ్చి, అభివృద్ధిపరిచి అంతర్జాతీయ ఓడరేవుగా మార్చాలన్నది కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. భారతదేశంలోనే ఒక రాష్ట్రం చొరవ తీసుకుని అతిపెద్ద ఓడరేవును నిర్మించడం ఇదే మొదటిసారని అన్నారు. ఈ ప్రాజెక్టు వ్యయం రూ.8,686 కోట్లలో రూ.5,370.86 కోట్లు కేరళ రాష్ట్రానివేనని అన్నారు. మిగిలిన రూ.2,497 కోట్లు అదానీ విళింజమ్ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఖర్చు చేస్తోందన్నారు. వయబిలిటీ గ్యాప్ ఫండ్ రూ.818 కోట్లను కేంద్రం అందజేస్తోందన్నారు. ఏటా జాతీయ స్థాయిలో సంభవించే 22కోట్ల డాలర్ల మేర నష్టం ఈ ఓడరేవుతో భర్తీ కావడం ప్రారంభమవుతుందన్నారు. దేశానికి సంభవించే నష్టాలను చాలా పెద్ద మొత్తంలోనే కేరళ పరిష్కరించగలగడం కేరళ ప్రజలందరికీ గర్వకారణమని వ్యాఖ్యానించారు. 'ఒప్పందం ప్రకారం, 2045కల్లా ఇది పూర్తి కావాల్సి వున్నా వేచి చూడలేదు. వాణిజ్య కార్యకలాపాలు 2024లోనే ప్రారంభమయ్యాయి. మిగిలిన అన్ని దశలు 2028కల్లా పూర్తవుతాయని' విజయన్ చెప్పారు. తీవ్రస్థాయిలో వరదలు, ఇతర జాతీయ విపత్తులు, కొవిడ్ మహమ్మారి ఇవన్నీ ఆర్థిక వ్యవస్థను అల్లకల్లోలం చేసినా కేరళ ఆగిపోలేదన్నారు. రూ.120 కోట్ల వ్యయంతో తీర ప్రాంత పునరావాసం, జీవనోపాధి అంశాలను కూడా పరిష్కరించామని తెలిపారు. క్రేన్ల నిర్వహణసహా పలు ఉద్యోగాలు స్థానిక యువతులకు ఇచ్చామ న్నారు. మహిళలకు నైపుణ్య కేంద్రం ప్రారంభించామన్నారు. ఐదు వేల కంటే ఎక్కువ ఉద్యోగాలు లభిస్తున్నాయని అన్నారు.

# ఇక్కడికి వచ్చి ఈత కొట్టినచో చట్టరీత్యా చర్య తీసుకొని కేసు నమోదు చేస్తాము : జవహర్ నగర్ పోలీసుల హెచ్చరిక



**మేడ్చల్ జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి:**

జవహర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కారం క్వారీలో గల నీళ్లలోకి స్విమ్మింగ్ కోసం వస్తున్నారు. ఇట్టి వారిని కొంతమంది ఇన్స్టాలో పెట్టడం వల్ల దాని లొకేషన్ చూసి ఇక్కడికి స్విమ్మింగ్ కోసం వస్తున్నారు. ప్రస్తుతం ఎండాకాలం సెలవులు రావడం వల్ల చాలామంది విద్యార్థులు గత కొంతకాలంగా జవహర్ పరిధిలోని మల్కారం క్వారీలో గల నీళ్ల దగ్గరికి స్విమ్మింగ్ కోసం వస్తున్నారు. అయితే చాలామందికి ఈత రకపోవడం వల్ల అందులోకి దిగి ప్రమాదవశాత్తు మరణించడం జరుగుతుంది. కావున ఇలాంటి సంఘటన కాకుండా జవహర్ నగర్ పోలీసులు వారి చుట్టూ ఒక కంచె ఏర్పాటు చేసి దాని మీద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా రెవిన్ విభాగానికి హెచ్‌ఎండి విభాగానికి జవహర్ నగర్ మున్సిపాలిటీ వారికి కూడా చెప్పడం జరిగింది వారు కూడా దీని చుట్టూ శాశ్వత ఫెన్సింగ్ చేస్తానని చెప్పి అన్నారు. కావున యువతకు తెలియజేయడం అనగా ఇక్కడికి ఎవరు ఈతకు రావద్దని తెలియజేస్తున్నాము అదేవిధంగా జవహర్ నగర్ పరిసర ప్రాంత ప్రజలకు కూడా ఇట్టి క్వారీ గుంతకి తమ యొక్క పిల్లల్ని తేవద్దని సూచించడం జరుగుతుంది ఎవరైనా ఇక్కడికి వచ్చి ఈత కొట్టినచో చట్టరీత్యా చర్య తీసుకొని కేసు నమోదు చేయడం జరుగుతుంది. ఇట్లు జవహర్ నగర్ పోలీసు వారు....

# "40 ఏళ్లుగా ఉంటున్నాం... మాకు న్యాయం చేయండి"



**యాదగిరిగుట్ట, మే 2 ( నివాస్ న్యూస్):**

యాదగిరిగుట్ట పట్టణంలోని శివాజీ నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న అగర్వాల్ మామ్‌చంద్‌కు చెందిన కుటుంబ సభ్యులు న్యాయం కోసం విలేకరులను ఆశ్రయించారు. మామ్‌చంద్ కుమారులు, కోడళ్లు, మనుమలు, మనుమరాళ్లు సహా మొత్తం 40 మంది సభ్యులతో కూడిన కుటుంబం గత 30-40 ఏళ్లుగా అదే ఇంట్లో నివసిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

వారిప్రకారం, 2006 సంవత్సరంలో మామ్‌చంద్ గోర్ల నర్సయ్య అనే వ్యక్తి నుంచి రూ.1,10,000కు ఆయా ఇంటిని కొనుగోలు చేశారని తెలిపారు. ప్రస్తుతం ఇంటిని అమ్మిన నర్సయ్య మరణించగా, కొనుగోలు చేసిన మామ్‌చంద్ కూడా ఇకలేరు. అయినా ప్రస్తుతం నర్సయ్య కుటుంబ సభ్యులు తమను ఇంట్లో నుండి వెళ్ళిపోవాలని బెదిరిస్తున్నారని మామ్‌చంద్ కుమారులు శంకర్‌లాల్, హనుమంత్, గణేష్, సత్యనారాయణ, చందులాల్, రాంలాల్, మోతీలాల్, మోహన్‌లాల్, హరికిషన్, శివకుమార్ తదితరులు విలేకరుల ముందు వాపోయారు. తాము 40 మంది సంతానమితో సహా అదే ఇంట్లో శాంతియుతంగా నివాసం ఉంటున్నామని, కొనుగోలు సమయంలో జరిగిన లావాదేవీలకు సంబంధించిన అన్ని ఆధారాలు, పత్రాలు తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ విషయంలో ఇప్పటికే హైకోర్టులో కేసు నడుస్తోందని తెలిపారు.ల తాము ఎక్కడికి వెళ్ళాలనే విషయంలో అసహాయంగా ఉన్నామని, తమకు న్యాయం చేయాలని ప్రభుత్వ అధికారులకూ, స్థానిక ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.

# మే 20న ఇందిరా పార్క్‌లో మహా ధర్నా..!

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు రామ రాజేష్ ఖన్నా పిలుపు..!

హైదరాబాద్ జిల్లా, మే 2 ( నివాస్ న్యూస్ ): జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కాంట్రాక్ట్ / ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మే 20న హైదరాబాద్ ఇందిరా పార్క్‌లో నిర్వహించనున్న మహా ధర్నాలో ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెకు అనుసంధానంగా ఈ మహా ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలన్నింటిలో పని చేస్తున్న అన్ని క్యాడర్స్‌కు చెందిన ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఈ కార్యక్రమానికి భారీగా హాజరై తమ ఐక్యతను చాటాలని కోరారు.

ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు:

ఉద్యోగ భద్రత

సముచిత వేతనాలు

శాశ్వతీకరణకు చట్టబద్ధమైన హామీ

పనిచేసే వాతావరణం



మెరుగుపరచడం

రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా తమ ప్రాథమిక హక్కులను పట్టించుకోవాలంటూ రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. తమ హక్కుల సాధన కోసం న్యాయపరమైన, శాంతియుతమైన మార్గంలో ఈ మహా ధర్నా నిర్వహించనున్నామని తెలిపారు.

ఈ మహా ధర్నాలో రాష్ట్రం నలుమూలల నుంచి వేల సంఖ్యలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు పాల్గొననున్నారు. ఇది ఉద్యోగుల చైతన్యానికి, ప్రభుత్వాన్ని జాగ్రత్త పరచేందుకు మైలురాయిగా నిలిచే అవకాశముందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాజ్ భవన్ లో గవర్నర్ను కలిసిన కాంగ్రెస్ నేతలు



**హైదరాబాద్, నివాస్ న్యూస్ మే 02**

తెలంగాణ ప్రభుత్వం బీసీలకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు ఏప్రిల్ 8 న గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపడంతో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, (ఎమ్మెల్సీ)టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ వారితో పాటు మాజీ రాష్ట్ర హౌజ్ ఫెడ్ చైర్మన్, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కుల గణనకు మోడల్‌గా తెలంగాణ

న్యూఢిల్లీ బ్యూరో : దేశవ్యాప్తంగా చేపట్టబోయే కుల గణనలో తెలంగాణను మోడల్‌గా కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యూసి) ఏకగ్రీవ తీర్మానం చేసింది. శుక్రవారం నాడిక్కడ అక్బర్ రోడ్‌లోని ఎఐసిసి ఓల్డ్ ఆఫీస్‌లో పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో సిడబ్ల్యూసి భేటీ జరిగింది. ఈ సమావేశంలో అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీతోపాటు ఎఐసిసి శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు హాజరయ్యారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, హిమాచల్‌ప్రదేశ్ సిఎం సుఖ్వీందర్ సింగ్, తెలంగాణ నుంచి సిడబ్ల్యూసిలో సభ్యులుగా ఉన్న మంత్రి దామోదర రాజనరసింహ, మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్ రఘువీరారెడ్డి పాల్గొన్నారు. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన ఈ భేటీ సుమారు రెండు గంటల వరకు సాగింది.




ఈ భేటీలో పహల్గాం ఉగ్రదాడికి కారణమైన పాకిస్తాన్‌కు బలమైన రిప్లే ఇవ్వడం, ఒబిసి కుల గణన, రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం క్యాప్‌ను ఎత్తి వేయాలనే అంశంపై ప్రధానంగా చర్చించారు. ఈ దిశలో పలు తీర్మానాలు చేశారు.

# భూక్య భవాని కిషోర్ కుమారుడు అశ్విక్ సాయి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు

హనుమకొండ జిల్లా మే 2 నివాస్ న్యూస్ ప్రతినిధి:- హనుమకొండ జిల్లా చిన్న పెండ్యాల రిసార్ట్ లో భూక్య భవాని కిషోర్ ముద్దుల కుమారుడు అశ్విక్ సాయికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు ముఖ్య నాయకులు జర్నలిస్టులు బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు వెంకన్న నాయక్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ క్రమశిక్షణ కమిటీ మెంబర్ లావుడియా రాజు నాయక్,పోరిక గులాబ్ సింగ్ రవినాథ్ ధన్ రాజ్ నాథ్ భూక్య మురళి నాయక్ సీనియర్ జర్నలిస్ట్ భూక్య శ్రవణ్ కుమార్ భూక్య మోహన్ నాయక్ భూక్య రాజు నాయక్ బోడ రాజేందర్ మాలోతు రవీందర్ నాయక్ అజ్మీర వెంకట్ భాస్కర్,మరియు



పెదనాన్న పెద్దమ్మ రజిత కిరణ్ కిషన్ చంద్రకళ రాజేశ్వరి రవి నాయక్ ఈమిలి రాహుల్ దిలీప్ అనూష్ పద్మ చింటూ శివ కిరణ్ శ్రవణ్ మొదలైన వారు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.....

# యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ యంగ్ ఇండియన్ సేవా పురస్కార ప్రధానోత్సవం

**ఇంటికో రక్త దాతలను తయారు చేయడం లక్ష్యం**

**రక్తదాతలే అసలైన ప్రాణదాతలు: అశోక్ రెడ్డి ఐఎఎస్**

హైద్రాబాద్ న్యూస్ జాతీయ స్థాయిలో యంగ్ ఇండియన్ సేవ పురస్కారం ప్రధానోత్సవ కార్యక్రమం హైద్రాబాద్ నాంపల్లి నెహ్రూ ఆడిటోరియం నందు యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండర్ ప్రెసిడెంట్ జె.బి. బాలు అధ్యక్షతన ఘనంగా జరిగింది.దేశంలోని వివిధ రాష్ట్రాల రక్త దాతలు యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యులు, ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండర్ ప్రెసిడెంట్ జె.బి.బాలు ప్రారంభ ఉపన్యాసంలో మాట్లాడుతూ.....వివిధ రాష్ట్రాలలో రక్త దాతలకు, 500 కంటే పైగా బ్లడ్ డొనేషన్ చేసిన వారికి, అత్యంత అరుదైన బాంబే బ్లడ్ గ్రూప్ దాతలకు మరియు వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు చేస్తున్నా వారికి యంగ్ ఇండియన్ సేవ పురస్కారం అందజేయాలని కమిటి తీర్మానం ప్రకారం పారదర్శకంగా నిర్వహించామని అన్నారు. రక్తం అడగడమే కాదు ఇవ్వడం కూడా నేర్చుకోవాలి. చిరంజీవి గారినీ స్ఫూర్తిగా తీసుకొని వారు నటించిన సినిమా స్టాలిన్ లో ఇచిన ఓ మెసేజ్ ను ఈ రక్త దాన ఉద్యమంలో బ్లడ్ కావాలని అడిగే వారితో వారి సైడ్ ఏ బ్లడ్ గ్రూప్ అయిన సరే ముగ్గురు రక్త దాతలను పరిచయం చేయాలని, ఇంటికో రక్త దాతలను తయారు చేయడం మా లక్ష్యమని ఆయన అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన జల మండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ఐఎఎస్ మాట్లాడుతూ... దేశంలో నలుమూలల అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, ప్రమాదాలు సంభవించిన వారికి రక్తదానం అందించాలి,అందరిలో చిరునవ్వును చూడాలని తపనతో జె బి బాలు.. యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఏర్పాటు చేయడం పట్ల




క్లబ్ చీఫ్ అడ్వైజర్ టి జి ఓ స్ అధ్యక్షులు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ... బ్లడ్ డోనర్స్ క్లబ్ ద్వారా రక్త గ్రహీతలకు ఎల్లపుడూ అందుబాటులో ఉంటూ సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. కొల్లి పాండేషన్ ఫౌండర్ కల్పన మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతంలో వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్నామని అన్నారు. జె బి బాలు గారితో అనుబంధం ఆనందంగా ఉందని అన్నారు. వివిధ రంగాలలో జాతీయ స్థాయిలో "యంగ్ ఇండియన్ సేవ పురస్కారం" జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ఐఎఎస్ చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం ఎన్నిక పురస్కార గ్రహీత లకు సన్మానించి యంగ్ ఇండియన్ సేవా పురస్కార అవార్డ్స్ అందజేసారు.

కే.సహస్ర చేసిన భక్తి సంగీత నృత్యం అందరినీ అలరించాయి.

# వైకల్యం శరీరానికి మాత్రమే, మనస్సుకు కాదు

**దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**





**ములుగు. నివాస్ న్యూస్ మే 2**

వైకల్యం శరీరానికి మాత్రమే, మనస్సుకు కాదని, దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా సంక్షేమ అధికారిణి కే. శిరీష అధ్యక్షతన మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వెంకటాపూర్, గోవిందరావుపేట మండలాలకు చెందిన నలుగురు దివ్యాంగులకు బ్యాటరీ తో నడిచే ట్రై సైకిళ్లను అంది0చే0దుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సీతక్క మాట్లాడుతూ వైకల్యం శరీరానికి మాత్రమేనని మనస్సుకు కాదని, దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే ఈ ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులు సకలాంగులకు ఏమాత్రం తీసిపోరని వారు ఇంకా విభిన్న సామర్థ్యాలను కలిగి ఉంటారని కొనియాడారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో, సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే దివ్యాంగులకు ఉపాధి కల్పించడం లో భాగంగా వారికి ఉద్యోగ అవకాశాల కొరకు ఏ ఆఫీసుల చుట్టూ తిరగకుండా నేరుగా వారికోసమే ప్రత్యేకంగా ప్రభుత్వం రూపొందించిన వెబ్ సైట్ లో వివరాలు నమోదు చేసుకుంటే వారి అర్హతలకు తగిన ఉద్యోగం లభించేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో మన ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమ కోసం వారి సాధికారతే లక్ష్యంగా వినూత్న కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందని అన్నారు. దివ్యాంగుల చేతికి ఊతకర్రలా మన ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, దివ్యాంగులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకంలో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని, జిల్లాలోని దివ్యాంగులకు ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారి చిత్రా మిశ్రా మాట్లాడుతూ దివ్యాంగులకు మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఈ సహాయ ఉపకరణాలను ఉచితంగా అందించడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. దివ్యాంగులు, ఈ సహాయ ఉపకరణాలను సక్రమంగా వినియోగించుకొని తమ వైకల్యాన్ని అధిగమించాలని సూచించారు. అనంతరం వెంకటాపూర్ మండలం లోని ఇ0చర్ల గ్రామానికి చెందిన బళ్ల సంజయ్, గోవిందరావుపేట మండలంలోని కర్లపల్లి గ్రామానికి చెందిన నాగయ్య, పసర గ్రామానికి చెందిన కృష్ణ, కందికట్ల సాంబయ్య అనబడే 90% వికలాంగత్వం కలిగిన ఈ నలుగురు దివ్యాంగులకు 2 లక్షల రూపాయల విలువైన బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మహేందర్, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ఇతర శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, దివ్యా0గుల సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ యంగ్ ఇండియన్ సేవా పురస్కార ప్రధానోత్సవం

**ఇంటికో రక్త దాతలను తయారు చేయడం లక్ష్యం**

**రక్తదాతలే అసలైన ప్రాణదాతలు: అశోక్ రెడ్డి ఐఏఎస్**







హైద్రాబాద్ న్యూస్ జాతీయ స్థాయిలో యంగ్ ఇండియన్ సేవ పురస్కారం ప్రధానోత్సవ కార్యక్రమం హైద్రాబాద్ నాంపల్లి నెహ్రూ ఆడిటోరియం నందు యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండర్ ప్రెసిడెంట్ జె.బి. బాలు అధ్యక్షతన ఘనంగా జరిగింది.దేశంలోని వివిధ రాష్ట్రాల రక్త దాతలు యుంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యులు, ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండర్ ప్రెసిడెంట్ జె.బి.బాలు ప్రారంభ ఉపన్యాసంలో మాట్లాడుతూ.....వివిధ రాష్ట్రాలలో రక్త దాతలకు, 500 కంటే పైగా బ్లడ్ డొనేషన్ చేసిన వారికి, అత్యంత అరుదైన బాంబే బ్లడ్ గ్రూప్ దాతలకు మరియు వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు చేస్తున్నా వారికి యంగ్ ఇండియన్ సేవ పురస్కారం అందజేయాలని కమిటి తీర్మానం ప్రకారం పారదర్శకంగా నిర్వహించామని అన్నారు. రక్తం అడగడమే కాదు ఇవ్వడం కూడా నేర్చుకోవాలి. చిరంజీవి గారినీ స్ఫూర్తిగా తీసుకొని వారు నటించిన సినిమా స్టాలిన్ లో ఇచిన ఓ మెసేజ్ ను ఈ రక్త దాన ఉద్యమంలో బ్లడ్ కావాలని అడిగే వారితో వారి సైడ్ ఏ బ్లడ్ గ్రూప్ అయిన సరే ముగ్గురు రక్త దాతలను పరిచయం చేయాలని, ఇంటికో రక్త దాతలను తయారు చేయడం మా లక్ష్యమని ఆయన అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన జల మండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ఐఎఎస్ మాట్లాడుతూ... దేశంలో నలుమూలల అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, ప్రమాదాలు సంభవించిన వారికి రక్తదానం అందించాలి,అందరిలో చిరునవ్వును చూడాలని తపనతో జె బి బాలు.. యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు .ప్రపంచంలో మానవుడు అన్నింటిని సాధించాడు కాని రక్తం సులువుగా తయారు చేయలేక పోయాడు. క్లబ్ సభ్యులు అందరికి ప్రాణదాతలు అవ్వడం అనేది ప్రశంసించ దగ్గ విషయమని అన్నారు. ద మిషన్ ఫౌండర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు మాట్లాడుతూ.. అందరికి ఆదర్శం ఈ బ్లడ్ డోనర్స్ క్లబ్ అని కొనియాడారు.మేము కూడా కొందరికి ఉపాధి కల్పించి నిరుద్యోగుల్లో ఆనందాన్ని నింపామని అన్నారు. క్లబ్ చీఫ్ అడ్వైజర్ టి జి ఓ స్ అధ్యక్షులు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ... బ్లడ్ డోనర్స్ క్లబ్ ద్వారా రక్త గ్రహీతలకు ఎల్లపుడూ అందుబాటులో ఉంటూ సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. కొల్లి పాండేషన్ ఫౌండర్ కల్పన మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతంలో వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్నామని అన్నారు. జె బి బాలు గారితో అనుబంధం ఆనందంగా ఉందని అన్నారు. వివిధ రంగాలలో జాతీయ స్థాయిలో "యంగ్ ఇండియన్ సేవ పురస్కారం" జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ఐఎఎస్ చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం ఎన్నిక పురస్కార గ్రహీత లకు సన్మానించి యంగ్ ఇండియన్ సేవా పురస్కార అవార్డ్స్ అందజేసారు.

కే.సహస్ర చేసిన భక్తి సంగీత నృత్యం అందరినీ అలరించాయి.

ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి ఐఎఎస్, ద మిషన్ ఫౌండర్, సి ఐ ఏడుకొండలు, టి జి ఓ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య, కొల్లి పాండేషన్ కల్పన, రజిత,వెంకట రెడ్డి, టి వి 9 హైదరాబాద్ కార్పండెంట్ లక్ష్మీ కాంత్ రెడ్డి ఆదిత్య శ్రీరామ్,నరేష్, ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్, మహేందర్ రెడ్డి, గోపరాజు శ్రీనివాస్,హనుమాన్ జిమ్ బ్లడ్ క్లబ్ ఫౌండర్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు

# వాడ వాడన పల్లె పల్లెనా జై భీమ్ జై బాపు జై సంవిదాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలి

**ప్రతి ఊరులో జెండా పండుగ చేయాలి**

**ఊర్లల్లో పార్టీ గద్దెలు లేనియెడల కచ్చితంగా గద్దెల నిర్మాణం చేయాలి**

**క్రమశిక్షణ తో సీనియర్ జూనియర్ తేడా లేకుండా కలిసిగట్టుగా**

**ఈ కార్యక్రమం విజయవంతం చేయాలి**

**మంగపేట మండల ఇంచార్జి గుమ్మడి సోమయ్య**





**మంగపేట మండలం నివాస్ న్యూస్ ప్రతినిధి మే 2**

రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప పైడాకుల అశోకన్న సూచనల మేరకు, శుక్రవారంరోజు మంగపేట మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశనికి ముఖ్య అతిధిగా జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమ మండల ఇంచార్జి గుమ్మడి సోమయ్య హాజరై మాట్లాడుతూ. ఇవ్వాళ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని భారత రాజ్యాంగ నిర్మాత అపర మేధావి భారత రత్న బాబాసాహెబ్ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి పై అమిత్ షా వ్యాఖ్యలు ఈ దేశ సమాజం క్షమించారనిదన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో వాడ వాడనా పల్లె పల్లెనా బలంగా తీసుకెళ్ళాల్సిన అసవరం ఎంతయినా ఉందన్నారు జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు కార్యకర్తల పోరాట ఫలితంగా నే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చిన తర్వాత మన ప్రజా ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి / సంక్షేమ పథకాలు మహాలక్ష్మి తో ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ తో 5 నుండి 10 లక్షలు పెంపు, గృహ జ్యోతి పథకం నుండి 200 యూనిట్ల ఉచిత సరఫరా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, గుడులేని నిరుపేద లకు ఇందిరమ్మ ఇండ్లు, రికార్డ్ స్థాయి లో ఉద్యోగ భర్తీ లు, రాజీవ్ యువ వికాసం తో నిరుద్యోగ యువత కు స్వయం ఉపాధి, 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, వరి సాగుకు క్వింటా కు 500 రూపాయలు బోనస్, బీసీ రిజర్వేషన్, ఎస్సి వర్గీకరణ, ఇలా మన ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి ప్రజలకు భలం గా వివరిస్తు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,కార్యకర్తలు, నాయకులు అందరు హాజరు అయ్యి ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాలి అని అన్నారు...

# పందెం కాసి ఐదు ఫుల్ బాటిల్లు తాగేశాడు ప్రాణాలు వదిలేశాడు




కర్ణాటక/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 2 నలుగురు స్నేహితుల మధ్య సరదాగా మొదలైన పోటీ ఓ యువకుడి ప్రాణాలు తీసింది. కర్ణాటక రాష్ట్రానికి చెందిన 21 ఏళ్ల కార్తీక్ అనే యువకుడు ఫ్రెండ్స్‌తో కలిసి రూ.10వేలకు పందెం వేసుకొని..ఐదు సీసాల మద్యంతాగి ప్రాణాలు కోల్పోయాడు.పోలీసుల వివరాల ప్రకారం..కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లాలోకు చెందిన కార్తిక్ అనే యువకుడికి గత ఏడాది వివాహం జరిగింది. అతని భార్య ఈ మధ్యే ఓ బిడ్డకు జన్మనిచ్చినట్టు తెలుస్తోంది. అయితే కార్తిక్, అతని మరో ముగ్గురి ఫ్రెండ్స్‌తో కలిసి పార్టీ చేసుకునేందుకు వెళ్లినట్టు తెలుస్తోంది. ఇక నలుగురు ఫ్రెండ్స్ పార్టీలో కూర్చుంటే మామూలుగా ఉంటుందా.. ఒకరిపై ఒకరు జోక్స్ వేస్తూ, పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ, ఎంతో సరదాగా ఏంజాయ్ చేస్తూ గడుపుతారు. కొన్ని సార్లు తినడం, తాగడం విషయంలో బెట్టింగ్స్ కూడా వేసుకుంటారు. ఇలాగే కార్తీక్, అతని ఫ్రెండ్స్ వెంకట రెడ్డి, సుబ్రమణి, మరో ముగ్గురి కలిసి పార్టీ చేసుకుంటుండగా ఓ పందెం పెట్టుకున్నారు. కార్తిక్ తాను ఐదు ఫుల్ బాటిల్స్ మద్యం తాగుతానని..ఫ్రెండ్స్‌తో అన్నట్టు తెలుస్తోంది. అలా తాగితే రూ.10,000 ఇస్తానని ఓ స్నేహితుడు కార్తీక్‌తో పందెం వేసుకున్నట్టు సమాచారం. దీంతో పెట్టుకున్న పందెం ప్రకారం.. కార్తిక్ ఐదు ఫుల్ బాటిల్స్ తాగినట్టు తెలుస్తోంది. అయితే అంతా బాగానే ఉంది అనుకున్నారు. కానీ మద్యం తాగిన కొద్దిసేపటికి కార్తిక్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో స్నేహితులు కార్తిన్‌ను వెంటనే కోలార్ జిల్లాలోని ముల్బాగల్‌లోని ఆసుపత్రికి తరలించారు. కార్తిక్‌ను పరీక్షించిన వైద్యులు అతనికి చికిత్స అందించారు. కాగా పరిస్థితి విషమించడంతో హాస్పిటల్‌లో పొందుతూ అతను మరణించాడు. దీంతో కార్తిక్ కుటుంబ సభ్యుల ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కార్తిక్ స్నేహితులు వెంకట రెడ్డి, సుబ్రమణి సహా ఆరుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే వారి స్నేహితుల్లో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేసినట్టు తెలుస్తోంది. మిగతా వారి కోసం పోలీసులు గాలిస్తున్నట్టు సమాచారం.

# ఈనెల 8న హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభం




**హైదరాబాద్, నివాస్ న్యూస్ మే 02**

మే 8న హైడ్రా పోలీస్ స్టేషన్ ను ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల కబ్జాలపై ఇకపై హైడ్రా స్టేషన్ లో కేసులు ఇప్పటికే సాధారణ పోలీస్ స్టేషన్ లలో నమోదు అయిన భూకబ్జా కేసులు సాధారణ పోలీసు స్టేషన్ ల నుంచి హైడ్రా పోలీసు స్టేషన్ కు కేసులు బదిలీ అయ్యే ఛాన్స్

# 350 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమలాపురం : బండారులంక గ్రామ పంచాయతీ వద్ద ఎల్వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి చే శుక్రవారం గ్రామ సర్పంచి పెనుమాల సునీత ఆధ్వర్యంలో 350 మందికి ఉచితకంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాజీ ట్రస్టీ చింతాశంకర మూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈక్యాంపు లో 350మందికిపరీక్షలు జరపగా20మందినిఆపరేషన్ నిమిత్తం వాహనంలో తరలించారు.

# ధాన్యం కొనుగోలు చేయాలని కైకరంలో రైతులు ధర్నా



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఉంగుటూరు : ధాన్యం కొనుగోలు టార్గెట్స్ పెంచాలని, రైతులకు గోనె సంచులు ఇవ్వాలని అంటూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఉంగుటూరు మండలం కైకరం వంతెన వద్ద రైతులు, కౌలు రైతులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ధాన్యం కొనుగోలు చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి ధాన్యం కొనుగోలు టార్గెట్స్ పేరుతో అన్నదాతలను ఇబ్బందులు గురి చేయడం తగదని అన్నారు. టార్గెట్స్ పూర్తయ్యాయని రైతులకు గోనె సంచులు ఇవ్వడం లేదని, రవాణా సౌకర్యం కల్పించడం లేదని చెప్పారు. కోసిన ధాన్యం ఆరుదలకు రావడంతో ఏమి చేయాలో అర్థం కాక కౌలు రైతులు

దిక్కు తోచని స్థితిలో అల్లాడుతున్నారని చెప్పారు. ధాన్యం కొనుగోలు లక్ష్యం కుదించడం వలన చివరి దశలో రైతులు ఇబ్బంది పడాల్సి వస్తోందన్నారు.

# ఆరు నెలల తర్వాత తెరుచుకున్న కేదార్నాథ్ ఆలయ తలుపులు




**హైదరాబాద్ నిమాస్ న్యూస్ మే 02**

ఉత్తరాఖండ్ లోని కేదార్నాథ్ దేవాలయం ద్వారాలు ఈరోజు ఉదయం తెరుచుకున్నాయి శుక్రవా రం ఉదయం 7 గంటలకు మంత్రోచ్ఛారణల మధ్య ఈ ఆలయ ద్వారాలు తెరిచా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామీ, హాజరయ్యారు ఇక ఆలయాన్ని రకరకాల పువ్వులతో అందంగా అలంకరించారు. జ్యోతిర్లింగాల్లో ఒకటైన కేదారనాథుడిని దర్శించు కునేందుకు దేశం నలుమూ లల నుంచి ఏటా లక్షలాది మంది దర్శించుకుంటుంటా రు. భారీ మంచు కారణంగా సుదీర్ఘకాలం మూసి ఉండే ఈ పుణ్యక్షేత్రం ఈరోజు తెరుచుకుంది. ఈ సందర్భంగా భక్తులపై హెలికాప్టర్ ద్వారా పూల వర్షం కురిపించారు. తలుపులు తెరచుకోనున్న నేపథ్యంలో ఆలయ ప్రాంగణాన్ని పూలతో అందంగా అలంకరించారు. దీనికోసం 13 టన్నుల పూలను వినియోగించారు. ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి ఈ వేడుకలకు విచ్చేసి, కేదారనాథుడికి తొలి పూజలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి భక్తులకు శుభాకాం క్షలు తెలియజేశారు. 6 నెలల కిందట ఆలయం తలుపులను మూసివేసే సమయంలో మూల మూర్తికి అలంకరించిన పూజావస్తువులను తొలగించారు. తాజా పూలతో స్వామివారిని అలంకరించారు. ఆ తరువాత అఖండ జ్యోతిని దర్శనం చేసుకున్నారు. కేదార్‌నాథ్ ఆలయం తలుపు తెరచు కోవడంతో చార్ ధామ్ యాత్ర సీజన్ ప్రారంభమై నట్టయింది. యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాలను చార్ ధామ్ క్షేత్రాలుగా పిలుస్తారు. యమునోత్రి, గంగోత్రి ధామాలు ఏప్రిల్ 30న అక్షయ తృతీయ రోజున తెరవగా, బద్రీనాథ్ ఆలయాన్ని ఈ నెల 4న తెరవనున్నారు. కాగా, కేదార్‌నాథ్ యాత్ర కోసం సోన్‌ప్రయాగ్ నుంచి హెలి కాప్టర్ సేవలు ప్రారంభమ య్యాయి. ఇటీవల జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమ త్తమయ్యాయి. ఈ చార్‌ధామ్ యాత్ర కొనసాగే మార్గంలో పోలీ సులు, భద్రతా బలగాలతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశాయి. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని భక్తులకు అధికా రులు చెబుతున్నారు.

# ఈతకు వెళ్లి ముగ్గురు చిన్నారుల మృతి




**నాగర్ కర్నూల్ జిల్లా నివాస్ న్యూస్ మే 02**

నాగర్‌కర్నూలు జిల్లాలోని పెద్దకొత్తపల్లిలో విషాద ఘటన చెరువులో ఈత కొడదామని వెళ్లి మృతి చెందిన అన్నాచెల్లెళ్లు మృతులను రక్షిత, గణేష్, శ్రవణ్‌కుమార్‌లుగా గుర్తించిన పోలీసులు వీరి మృతితో శోకసంద్రంలో కుటుంబం

# 'మతం మారితే కులం వర్తించదు'- ఏపీ హై కోర్ట్ సంచలన వ్యాఖ్యలు



**విజయవాడ నివాస్ న్యూస్ మే 2**

ఏపీలో మతం మారితే కులం వర్తించదని ఏపీ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం గ్రామంలో చింతాడ ఆనంద్ అనే వ్యక్తి క్రైస్తవ మతంలోకి మారి చర్చి పాస్టర్గా జీవనం సాగిస్తున్నాడు. ఓ వివాదంలో ఆయన పలువురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశాడు. అయితే మతం మారిన ఎస్సీ వ్యక్తి హిందువు కాజాలడని, అతనికి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం వర్తించదని కోర్టు తీర్పును ఇచ్చింది.

# ఏపీలో రేపటి నుంచి గ్రూపు 1 మెయిన్స్ పరీక్షలు

## 13 పరీక్ష కేంద్రాలు...4,496 మంది అభ్యర్థులు




**అమరావతి నివాస్ న్యూస్ మే 02**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు శనివారం ప్రారంభం కానున్నాయి. ఈనెల 3న తెలుగు, 4న ఇంగ్లిష్ అర్హత పరీక్షలు జరుగుతాయి. ఈనెల 5 నుంచి 9వతేదీ వరకు మెయిన్స్‌లో ప్రధాన పరీక్షలు జరుగుతాయి. విశాఖపట్నంలో 2,విజయవాడలో 6, తిరు పతిలో 3, అనంతపురంలో 2, పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఏపీపీఎస్సీ వివరించింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్షలు జరుగుతాయని,ఉదయం 8:30నుండి 9.45 గంటల వరకు అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తా రని తెలిపింది. అభ్యర్థులు పరీక్ష కేంద్రం లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూ డదని సూచించింది,

# వెలగపూడి చేరుకున్న ప్రధాని మోదీ.



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మే 2**

వెలగపూడిలో మోదీకి స్వాగతం పలికిన గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం.

# పహల్గామ్ ఉగ్రదాడి.. ఎన్ఐఏ 3డీ మోడలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 2**

పహల్గామ్ ఉగ్రదాడి కేసును నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ దర్యాప్తు వేగవంతం చేసింది. 3డీ టెక్నాలజీ, డ్రోన్ దృశ్యాలు, ఉపగ్రహ చిత్రాలు అడ్వాన్స్డ్ ఫోరెన్సిక్ పద్ధతుల్లో దర్యాప్తు కొనసాగిస్తోంది. అత్యాధునిక సాంకేతికత సాయంతో ఈ ఘటనకు సంబంధించి హై రిజల్యూషన్ 3డీ మోడలు ఎన్ఐఏరూపొందిస్తుంది. మరోవైపు ఎన్ఐఏబృందాలు దేశవ్యాప్తంగా పర్యటిస్తూ దాడి నుంచి ప్రాణాలతో బయటపడిన వారి వివరాలను సేకరిస్తున్నాయి.

# బాబా రాందేవ్‌కు ఢిల్లీ హైకోర్టు వార్నింగ్




**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 2**

తమ ఆదేశాలను పట్టించుకోకుండా రూహ్ అఫ్జాపై మరోసారి వ్యాఖ్యలు చేయడంపై సీరియస్ 'షర్బత్ జిహాద్' వ్యాఖ్యలను రిపీట్ చేసినందుకు.. తీవ్ర విమర్శలు గుప్పించిన హైకోర్టు గతంలో రూహ్ అఫ్జా లాభాలు మదర్సాలు, మసీదుల నిర్మాణాలకు ఉపయోగిస్తున్నారని ఆరోపణ.

# ప్రకృతి ప్రేమికుడు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని ఆంగ్ల ఉపాధ్యాయులు బాలు నాయక్ కు జాతీయ యంగ్ ఇండియన్ సేవ పురస్కారం అవార్డు

## వృత్తి ఉపాధ్యాయుడు ప్రవృత్తి సమాజ సేవ

**నివాస్ న్యూస్ పాల్వంచ**

జాతీయ స్థాయిలో యంగ్ ఇండియన్ సేవా పురస్కార అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం హైద్రాబాద్ నెహ్రూ ఆడిటోరియం నందు యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండర్ ప్రెసిడెంట్ జె బి బాలు నాయక్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని నందు ఆంగ్ల ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్ కు జాతీయ స్థాయిలో "యంగ్ ఇండియన్ సేవ పురస్కారం" జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ఐఎఎస్ చేతుల మీదుగా అందజేసారు. పట్టెడన్నం,రక్త దాతలను ఏర్పాటు చేయడం, వాతావరణ సముతుల్యం కోసం మొక్కలు నాటడం, క్లాత్ బ్యాగులు పంపిణీ చేయడం మొదలగు కార్యక్రమాలు చేస్తున్నా బాలు నాయక్ ను సామాజిక,పర్యావరణ పరిరక్షణ విభాగంలో ఈ పురస్కారం అందజేసారు. ప్రస్తుతం ఐక్య తల్లిదండ్రుల సంఘంలో పర్యావరణ పరిరక్షణ విభాగం జిల్లా చైర్మన్ గా, వాక్ ఫర్ ట్రీస్ చీఫ్ అడ్వైజర్ గా, ప్రకృతి హరిత దీక్షా గౌరవ సభ్యులుగా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో 'ద మిషన్'



ఫౌండర్, సిఐ ఏడుకొండలు, టిజిఓ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య, కొల్లి పౌండేషన్ కల్పన,వెంకట రెడ్డి, ఆదిత్య శ్రీరామ్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, స్పెషల్ ఆఫీసర్ టి.మధుకర్, ఏటిడిఓ చంద్రమోహన్, పాఠశాల హెచ్ఎం ఎల్.రామారావు, వార్డెన్ స్టాఫ్ సెక్రటరీ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, భోదేనేతర సిబ్బంది తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఢిల్లీలో దంచి కొడుతున్న కుండపోత వర్షాలు!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 02**

దేశ రాజధాని ఢిల్లీలో వానలు దంచి కొడుతున్నా యి, ఓవైపు గాలి వాన బీభత్సం సృష్టిస్తుంటే మరోవైపు తీవ్రమైన దుమ్ము ఢిల్లీని కమ్మే సింది,శుక్రవారం తెల్లవారు జామున ఉరుములు మెరు పులతో కూడిన వర్షాలు కురవడంతో రాజధాని నగరం అతలాకుతలం అయింది, దీంతో ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇక తీవ్రమైన ఈదురుగాలు ల కారణంగా విమాన రాకపోకలకు తీవ్ర అంతరా యం ఏర్పడింది. ప్రస్తుతం విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. కనెక్టివిటీ విమానాలు అందుకోవల్సిన ప్రయాణి కులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇందిరాగాంధీ అంతర్జాతీ యం విమానాశ్రయంలోనే ప్రయాణికులు నిలిచిపో యారు. సిబ్బంది ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణికులకు సేవలు అందిస్తుందని ఢిల్లీ విమానాశ్రయం హామీ ఇచ్చింది. ప్రయాణికులు విమాన సంస్థల వైబ్‌సైట్లు చెక్ చేసుకోవాలని సూచించింది. విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని.. ప్రయాణికులు వైబ్‌సైట్‌ను పరిశీలించుకోవాలని ఎయి రిండియా సూచించింది. అంతరాయాలను తగ్గించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామని తెలి పింది. కొన్ని విమానాలు ఆలస్యం అవుతున్నా యని.. ఇంకొన్ని దారి మళ్లించినట్లుగా పేర్కొంది. విమాన షెడ్యూల్‌ను చెక్ చేసుకోవాలని సూచించింది. ఇక ఢిల్లీలోని ద్వారక, ఖాన్‌పూర్, సౌత్ ఎక్స్‌టెన్షన్ రింగ్ రోడ్, మింటో రోడ్, లజ్‌పత్ నగర్ మరియు మోతీ బాగ్ వంటి ప్రాంతా ల్లో నీరు నిలిచిపోయింది. ఇక భారీ ఈదురుగాలుల కారణంగా చెట్లు కూలిపో యాయి. కొన్ని కొమ్మలు రహదారులపై పడిపోయాయి. అయితే అధికారులు నష్టాన్ని



అం చనా వేయలేదు. వీలైనంత వరకు ప్రజల్లో ఇళ్లల్లోనే ఉండాలని ప్రజలకు అధికారులు సూచించారు. ప్రస్తుతం ఢిల్లీలో ఉష్ణోగ్రత 19.8 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఢిల్లీ అంతటా భారీ వర్షాలు, తుఫానులు సంభవిస్తాయని.. గంటకు 70–80 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ వార్నింగ్ ఇచ్చింది. ఉత్తరప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. శనివారం వరకు ఢిల్లీలో భారీ వర్షాలు, ఉరుములు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతా వరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. మే నెలలో ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతా యని.. ఇప్పుడు ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది.

# నూతన మెడికల్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే







నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలో.ఇర్ఫాన్ నూతన మెడికల్ షాప్ ను ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణ రెడ్డి మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి కుమార్ యాదవ్ , కాంగ్రెస్ నాయకులు కట్ట సురేష్ గుప్తా మరియు ముఖ్య నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రావు ఘనంగ విగ్రహావిష్కరణ...







**మేడ్చల్ జిల్లా మే 02,నివాస్ న్యూస్ ప్రతినిధి:-.**

కుషాయిగూడ బస్సు డిపో ముందు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, కుషాయిగూడ డిపో మేనేజర్ మహేష్ కుమార్, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహదాతలు చుక్కాపురం నర్సింగ్ రావు, చినింగని ఆనంద్ రావు మాకు ఈ అవకాశం కలిగినందుకు చాలా ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లూరి అంజన్న మాట్లాడుతూ.. ఒకప్పుడు కుషాయిగూడ డిపో అంటే తెలంగాణ ఉద్యమంలో ముందుండి డిపో కార్మికులు ఉద్యమం స్ఫూర్తితో పనిచేశారని కొనియాడారు. మహనీయులు ఎందరో ఉద్యమం కోసం పాటుపడిన మహానుభావులు ఎంతోమంది ఉన్నారని అన్నారు. పెద్దలు స్వతంత్రం కోసం పోరాడిన నాయకులు బహుజనుల కోసం పోరాడిన ఎంతోమంది నాయకులు విగ్రహాలు ఏర్పాటు చేసుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. రాజ్యాధికారం కోసం పోరాటం చేయవలసిన సమయం ఆసన్నమైనదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బానిసత్వపు బ్రతుకుల నుండి బయటకు రావాలని పిలుపునిచ్చారు. బహుజనులు ఐక్యంగా ఉంటే మనకు కావలసినవి పోరాటం చేసి సాధించుకోవచ్చని గుర్తు చేశారు. బహుజన రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని అన్నారు. గతంలో మొదట డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నాం, తర్వాత జ్యోతిరావు పూలే దంపతులు విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నాము, నేడు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు చేసుకున్నందుకు విగ్రహ దాతలకు, సహకరించిన మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ స్టేట్ ప్రెసిడెంట్ వల్లూరి బాబు, స్టేట్ జనరల్ సెక్రెటరీ దుబ్బాక యాదయ్య, కుషాయిగూడ డిపో ప్రెసిడెంట్ చక్రం మోహన్, సెక్రటరీ పండరి, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కౌశల్య , సభ్యులు బి నర్సింగరావు వి చుక్కాపురం దాసుజంగయ్య జి ఆనంద్, సత్యనారాయణ సుగుణాకర్ రామకృష్ణ లీలా రావు, తిరుపతి, రవి కిరణ్, ఎస్సీ ఎస్టీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శంకరాచార్య స్వామికి ప్రత్యేక పూజలు



అమరావతినివాస్ న్యూస్ ప్రతినిధి అమరావతి పంచారామ క్షేత్రమైన శ్రీ బాల చాముండికా సమేత అమరేశ్వర స్వామి దేవస్థానం లో ఉపాలయమైన శ్రీ పంచాయతన పూర్వక అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం లో శుక్ర వారం శంకరాచార్య స్వామివారికి శంకర జయంతి సందర్భంగా ఆలయ అర్చకులు శంకరమంచి మధుసూదన శర్మ స్వామివారికి అత్యంత వైభవంగా పంచామృత అభిషేకాలు జరిపిన అనంతరం విశేషాలంకరణ చేసి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు శ్రీ బాల చాముండి కా సమేత శ్రీ అమరేశ్వర స్వామి దేవస్థానం సహాయ కమిషనర్ కుమారి రేఖ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసి ప్రసాదాలు పంచి పెట్టారు

## ప్రధాని మోదీ సభకు భారీగా తరలి వెళ్తున్న రాజధాని రైతులు మహిళలు




అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి పల్నాడు జిల్లాలలో నుండి భారీ ఎత్తున తరలిన తెలుగుదేశం మహిళలు కార్యకర్తలు నాయకులు తెలుగుదేశం అభిమానులుఈ రోజున నవ్యాంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతి పునర్నిర్మాణ శంకుస్థాపన సభకు భారీగా తరలి వెళ్తున్న రాజధాని రైతులు మహిళలు ఈ కార్యక్రమంలో అఖిల భారత పంచాయతీ పరిషత్ న్యూఢిల్లీ జాతీయ ఉపాధ్యక్షులు మరియు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, రైతు నాయకులు నూతలపాటి రామారావు, దనేకుల రామారావు తదితరులు పాల్గొన్నారు

## గంగపట్నం పల్లిపాళెంలో కన్నుల పండుగగా జరిగిన సీతారామ విగ్రహ ప్రతిష్ట పూజలు



ఇందుకూరుపేట నివాస్ న్యూస్ ప్రతినిధి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం ఇందుకూరుపేట మండలం పల్లెపాలెం గ్రామంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అపూర్వ స్వాగతం పలికిన పల్లిపాళెం వాసులు మరో మూడు రోజులలో ప్రతిష్టించనున్న సీతారామ స్వామి అమ్మవార్ల విగ్రహలకు వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సీతారామ స్వామి అమ్మవార్ల విగ్రహ పూజల పుణ్య కృతువులో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. స్వామి అమ్మవార్ల విగ్రహాలకు పవిత్ర జలాలు, పుష్పాలు చెల్లుతూ సాగిన ప్రత్యేక పూజలో పాల్గొని ఆమె వేదపండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ సీతారాములు స్వామి అమ్మవార్ల ఆశీర్వాదాలతో గంగపట్నం పల్లిపాళెం సుభిక్షంగా వుండాలని పల్లిపాళెం వాసులు ఆయురారోగ్యాలతో వుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దువ్వూరుకళ్యాణ్ రెడ్డి, రావెళ్ల వీరేంద్ర నాయుడు, కోడూరు కమలాకర్ రెడ్డి, జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి స్థానిక నాయకులు వెంకట రమణారెడ్డి, హరికృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని అమరావతికి భట్టిప్రోలు నుండి బయలుదేరిన జన సందోహం.



భట్టిప్రోలు నివాస్ న్యూస్ ప్రతినిధి రాజధాని అమరావతి అభివృద్ధి పనుల పునఃప్రారంభం మరియు ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనకు వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు ఆదేశాల మేర భట్టిప్రోలు మండలం నుండి భారీ జన సందోహం బయలుదేరి వెళ్లారు. సుమారు 44 వాహనాలలో భారీగా తరలివెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో మూడు బస్సుల్లో నాయకులు కార్యకర్తలు రాజధాని తరలి వెళ్లారు.సూరేపల్లి, కోనేటిపురం నుండి మండల పార్టీ అధ్యక్షులు వాకా శేషుబాబు ఆధ్వర్యంలో ప్రజలు వాహనాలలో తరలి వెళ్లారు. వెల్లటూరు లంక గ్రామాల నుండి మోటూరు పుణ్య శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, వేములపల్లి జగన్నాథ రావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు రాజధాని నరేంద్ర మోదీ సభకు భారీగా తరలి వెళ్లారు అదేవిధంగా మండలంలోని ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు తరలి వెళ్లారు.

## కిషోరి బాలికా వికాసం పై మహిళలకు అవగాహన

వి కోట :నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రభుత్వం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కిషోరి బాలికా వికాసం కార్యక్రమం ద్వారా మహిళలు వారి హక్కులను రక్షించుకోవడం పట్ల అవగాహన కల్పించుకోవాలని బైరెడ్డిపల్లి సిడిపిఓ అరుణకుమారి తెలిపారు. మండల కేంద్రమైన వి కోటలోని వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో సర్పంచ్ పిఎన్ లక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశానికి వారు విచ్చేసి ప్రసంగించారు.

## ఘనంగా కిషోర్ వికాసం



సఖినేటిపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అప్పనారాముని లంక గ్రామంలో మే 2 తేదీ నుండి 10 తేదీ వరకు గ్రామస్థాయి వేసవి శిబిరాలను వైభవంగా ప్రారంభించింది. ముఖ్య అతిథిలుగా ఎంపిపి మల్లిబాబు పాల్గొని, ఐ సి డి ఎస్ సి డి పి ఓ రమాదేవి లాంఛనంగా ప్రారంభించారు. ఆమే మాట్లాడుచూ 11సం.ల నుండి 18 సంవత్సరాల గాల కిషోర్ బాలికల పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, రక్షణకు సంబంధించిన, విద్యారంగం, బాల్య వివాహాలు, అక్రమ రవాణా, ఫోక్ షో గూర్చి, కిషోర్ బాలికలకు వివరించారు. ఎంపిపి మల్లి మాట్లాడుచూ కిషోర్ బాలికలు అన్నిరంగాలలో ముందుండాలని, విద్య యొక్క అవశ్యకత ను గూర్చి, బాలికలు సెల్ ఫోన్లు వాడకుండదని, తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుబ్బరాజు, గ్రామశాఖ పెద్దిరాజు, సూపర్వైజర్ షేక్ మీరా మనిషా, కీర్తి, శాంత కుమారి, అంగన్వాడి కార్యకర్తలు, ఆశావర్కర్లు, కిషోర్ బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

## పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాద బాధితులకు సహాయం.



మమ్మిడివరంనివాస్ న్యూస్ ప్రతినిధి :విపత్కర పరిస్థితులలో బాధితులు ఆదుకోవడం చాలా అభినందించదగ్గ విషయం అని మండల అభివృద్ధి అధికారి తాడి శ్రీ వెంకటచారి అన్నారు. ముమ్మిడివరం మండలం ఠాణేలంక పంచాయతీ పరిధిలోని బలుసులంక గ్రామంలో గత నెల 24వ తేదీన చిన్నం ప్రసాద్ అనే వ్యవసాయ కూలీ కుటుంబం అగ్ని ప్రమాదానికి గురైన సందర్భంగా పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సభ్యులు సమకూర్చినటువంటి నిధులతో ఐదు వేల రూపాయలు చెక్,నిత్యవసర వస్తువులు ,వంట సామాగ్రిని మండల అభివృద్ధి అధికారి తాడి శ్రీ వెంకటాచారి మరియు ఆల్ ఇండియా ఓ ఎన్ జి సి ఎస్ సి ఎస్ టి కార్యదర్శి రవీంద్ర నునావత్ చేతులమీదుగా బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారు మండలంలోని అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో బాధితులకు అండగా నిలిచినందుకు వారిని ఈ సందర్భంగా అభినందించడం జరిగింది. వరదలు ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ఈ ఆ సేవా కార్యక్రమాలు పాల్గొనడం అభినందించి దగ్గర విషయం అని ఆయన కొనియాడారు. పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు కె .వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంస్థ ప్రతి సభ్యులు కూడా వ్యక్తిగతంగా విరాళాల ద్వారా ఈ యొక్క నగదు,నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నక్క శివకుమార్,చిన్నం రాంబాబు, సంస్థ సభ్యులు సిహెచ్ శ్రీనివాసరావు ,జి వి సత్యనారాయణ,కేబీవి కిషోర్, సిహెచ్ వెంకట సుధీర్ ,రాంజీ అరుణ్ కుమార్, బి శరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ సభ ప్రతి పక్షనేత రాహుల్ గాంధీ పోరాటమే కులగణన



అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి మే 2 :కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, భావి భారత ప్రధాని ,లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రతినిత్యం పార్లమెంటు లో దేశవ్యాప్తంగా కుల గణన జరగాలని బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం వలన కేంద్ర ప్రభుత్వం బిజెపి దిగి వచ్చిందని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అయితాబచ్చల సుభాషిని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రానున్న రోజులలో జరగబోయే జనాభా లెక్కలలో కుల గణనను చేర్చాలని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా స్వాగతిస్తుందని ,కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ మోడల్ ను అనుసరించి కుల గణన రూపొందించడంలో కాంగ్రెస్ పార్టీ నుండి సిద్ధంగా ఉన్నట్లు రాహుల్ గాంధీ తెలిపారు. ఈ కులగణన భారతదేశంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేద ప్రజల అభివృద్ధి కి ఎంతో దోహదపడుతుందని, కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి విజయం సాధించిన రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలుపుతూ అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అయితాబత్తుల సుభాషిణి ఒక ప్రకటనలో తెలిపారు.

## అత్యంత వైభవముగా శ్రీ భగవత రామానుజల వారి జయంతి ఉత్సవాలు....



సఖినేటిపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి :డాబిఆర్అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామములో వేంచేసియున్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిదిలో విశిష్టాద్వైత మతస్థాపకులైన శ్రీ భగవత రామానుజల వారి 1008 వ జయంతి, తిరు నక్షత్రం సందర్భముగా ది.30 ఏప్రియల్ తేది నుండి మే 2 తేదీవరకు విశేషఅర్చనలు,అలంకారములతో దివ్య ప్రభంద సేవా కాలం నిర్వహించి శ్రీభగవతరామానుజలవారిజయంతిఉత్సవాలుఅత్యంతవైభవముగా నిర్వహించినారు. ఈకార్యక్రమంలో ఆలయ స్థానాచార్య రామ రంగాచార్యులు, ఆలయ అర్చకులు రమేష్, వైష్ణవఆచార్యులు, అసిస్టెంట్ కమిషనర్ వి సత్యనారాయణ లు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా సేవా పురస్కారం అందుకున్న తిరుమల శెట్టి ఉమర్ శంకర్







నివాస్ న్యూస్ ప్రతినిధి పొన్నూరు: హైదరాబాదులో నాంపల్లి మదీనా స్కూల్లోయంగ్ ఇండియా పదవ వార్షికోత్సవానికి పలు రాష్ట్రాలలో రక్తదానంమోటివేటర్లకు యంగ్ ఇండియా సేవా పురస్కార్ 2025అవార్డ్స్ కి మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమల శెట్టి ఉమాశంకర్ ని ఎంపిక చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అశోక రెడ్డి ఐ ఎ ఎస్ హైదరాబాద్ మేనేజర్ డైరెక్టర్ హెచ్ ఎమ్ డబ్ల్యు ఎస్ /ఎస్ బి శ్రీలత శోభన్ రెడ్డి డిప్యూటీ మేయర్ జిహెచ్ఎంసి ఏడుకొండలు సర్కిల్ ఇన్స్పెక్టర్ బాలు యంగ్ ఇండియా ప్రెసిడెంట్ చేతుల మీదగా తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణానికి చెందిన మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమల శెట్టి ఉమాశంకర్ వారి టీం రక్తదానం సర్వీస్ చేస్తున్నందుకు కానుఈ పురస్కారంయంగ్ డైనమిక్ ఆఫీసర్ అశోక్ రెడ్డి చేతుల మీదుగా తీసుకోవడం చాలాఆనందంగాఉంది అని ఉమా శంకర్ అన్నారు మేముఅడగ్గానే రక్తదానం చేసిన రక్తదాతలకు ఈ అవార్డు అంకితంఅన్నారు ఈ కార్యక్రమంలో ట్రెజరీ చిలక పాటి సింహాద్రి పాల్గొన్నారు.

## బాలికల భవితకు కిసోరీ వికాసం





నివాస్ న్యూస్ ప్రతినిధి పిడుగురాళ్ల బాలికలే లక్ష్యంగా మోసాలు అధికమైయ్యాయి. ముఖ్యంగా ప్రేమ పేరుతో వంచన చేస్తున్నారు. గర్భిణీలను చేసి ఊడాయిస్తున్నారు.రాజీ పేరుతో బాల్య వివాహాలు జరిపిస్తున్నారు. ఇటీవల కాలంలో ఇలాంటి ఉదాంతాలు అధికంగా వెలుగులోకి వస్తున్నాయి. బాలికలకు ఎదురయ్యే సమస్యలు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం కిశోరీ వికాసం పేరుతో కార్యక్రమాన్ని రూపొందించి0ది. విద్యా, నైపుణ్యం, ఎదుగుదల, పోటీ తత్వం, వ్యక్తిగత పరిశుభ్రత తదితర 12 అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. అదేంది పిడుగురాళ్ల ప్రాజెక్టు ఐ.సి.డి.ఎస్ పరిధిలో గల పిడుగురాళ్ల మండలం, పిడుగురాళ్ల మున్సిపాలిటీ, మాచవరం మండలంలో విలేజ్ , వార్డు లెవల్ కమిటీలు, ఫామ్ చేసి ఈ కమిటీల ద్వారా ప్రాజెక్టు పరిధిలో ఉన్న 11 టు 14 , 15 టు 18 వయసులో ఉందా బాలికలకు అవగాహన కార్యక్రమాలు ది.02-05-2025న శుక్రవారం నాడు వార్డు స్థాయిలో ప్రారంభించడం జరిగింది. వార్డులలో ఉన్న పిల్లలను 20 మందిని ఒక గ్రూపుగా తయారుచేసి వారికి మే 2వ తేదీన నుండి జూన్ 10 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడును. ఈ కార్యక్రమాలు అన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామ, వార్డు సచివాలయాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడును.

## రంగస్థల కళాకారులను ప్రోత్సహించటం అభినందనీయం -ఆనందబాబు.



భట్టిప్రోలు నివాస్ న్యూస్ ప్రతినిధి పరుచూరి రఘుబాబు స్మారక జాతీయ నాటకోత్సవాల ద్వారా రంగస్థల కళాకారులను ప్రోత్సహించటం అభినందనీయమని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.పరుచూరి రఘుబాబు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 27వ తేదీ నుండి ప్రారంభమైన నాటకోత్సవాల సందర్భంగా ముగింపు ముగింపు రోజు శాసనసభ్యులు ఆనందబాబు పాల్గొని ప్రదర్శనలను వీక్షించారు.అనంతరం మనం విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు సినీ రచయిత పరుచూరి వెంకటేశ్వరరావు, తెలుగు సినీనటి పోలిశెట్టి శివ పార్వతి, డాక్టర్ ఐనాల మల్లేశ్వరరావు, రామకోటేశ్వరరావు, వేజెండ్ల బసవ పున్నారావు (పెద్దబ్బాయి),రాయన ప్రసాదరావు,మండవ రామకోటేశ్వరరావు, వేజెండ్ల సతీష్,రావూరి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీరుస్తున్న మానవతా లైఫ్ స్టైల్ కుమారిచే మజ్జిగ వితరణ




నివాస్ న్యూస్ ప్రతినిధి పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ: మే2: అసలే ఎండాకాలం.... ఆపై భగభగ మండే ఎండలు ఆ దెబ్బకు ప్రజలు బేజారు.. తాగుదామంటే గుక్కెడు నీళ్లు సైతం రూపాయలు చెల్లించి త్రాగవలసిన రోజులలో మానవతా ఉచితంగా మజ్జిగ చలివేంద్రంతో నేనున్నానంటూ ముందుకు వచ్చింది. వివరాల్లోకి వెళితే ఆచంట నియోజకవర్గ పరిధిలోని పెనుగొండ మండలం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ నల్లిమిల్లి విజయరాజు టీం సభ్యులు ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని ముందస్తు ప్రణాళికతో పెనుగొండ పట్టణం గాంధీ బొమ్మ సెంటర్లో మజ్జిగ వితరణ సెంటర్ ప్రారంభించారు. నాటి నుండి నేటి వరకు చిన్న పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, ప్రజలకు అనునిత్యం చల్లని మజ్జిగ వితరణ చేస్తూ తీరుస్తూ పలువురు మన్నన్నలు అందుకుంటున్నారు. శుక్రవారం పట్టణంలో తన పుట్టినరోజు సందర్భంగా నేను సైతం మానవతా దృక్పథంతో అంటూ ఒక చిరు ఉద్యోగిని లైఫ్ స్టైల్ కుమారి వితరణతో పెద్ద ఎత్తున మానవతా మజ్జిగ పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా లైఫ్ స్టైల్ కుమారి సేవా నిరతిని పలువురు ప్రశంసించారు.

## 350 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు



అమలాపురంనివాస్ న్యూస్ ప్రతినిధి బండారులంక గ్రామ పంచాయతీ వద్ద ఎల్వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి చే శుక్రవారం గ్రామ సర్పంచి పెనుమాల సునీత ఆధ్వర్యంలో 350మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీశైలం మాజీ ట్రస్టీ చింతా శంకర మూర్తి ముఖ్య అతిథిగా హాజర య్యారు.ఈ క్యాంపు లో 350 మంది కి పరీక్షలు జరపగా 20 మందిని ఆపరేషన్ నిమిత్తం వాహనంలో తరలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఎల్వి.ప్రసాద్ కంటి ఆసు పప్రతినిధులు జి.నగేష్, ఎం.వెంకటేష్ఎస్.విజరు, పాల్గొన్నారు.

# ఉల్లాసంగా - ఉత్సాహంగా ప్రారంభమైన తాళ్ళరేవు చిల్డ్రన్స్ క్లబ్ సమ్మర్ క్యాంప్ 2025

తాళ్లరేవు: నివాస్ న్యూస్ ప్రతినిధి :తాళ్లరేవు చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ 2025 శుక్రవారం ఉల్లాసంగా, ఉత్సాహంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా సమ్మర్ క్యాంపులో విజ్ఞానం, వినోదం, వికాసం పేరుతో నిర్వహించిన పలు కార్యక్రమాలను ఎంపీపీ రాయుడు సునీత గంగాధర్, జడ్పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, ముమ్మిడివరం ఏఎంసీ మాజీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ లు బెలూన్స్ ను గాలిలోకి వదలగా విద్యార్థులు ఆ బుడగలను బ్లాస్ట్ చేయడం ద్వారా సమ్మర్ క్యాంపు చిన్నారుల కేరింతల తో ప్రారంభమైంది. ఈ సందర్భంగా చిల్డ్రన్స్ క్లబ్ ప్రతినిధి గుత్తుల మల్లేశ్వరరావు పది రోజులు పాటు ప్రజా సంఘాల భవనం, విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో జరగబోయే కార్యక్రమాలను వివరించారు. చిన్నారులకు ఏజ్ గ్రూప్ ఆధారంగా డ్రాయింగ్, క్రాఫ్ట్ శిక్షణ, వ్యాసరచన, జీ. కె. అండ్ క్విజ్ పోటీలు, డాన్స్, పాటలు, ఆటల పోటీలు, స్పోకెన్ ఇంగ్లీష్, నీతి కథలు, వ్యక్తిత్వ వికాసం తో పాటు ఈ ఏడాది ప్రత్యేకంగా మ్యాజిక్ షో నిర్వహించనున్నట్లు తెలిపారు. నిపుణులైన ఉపాధ్యాయులచే ఈ సమ్మర్ క్యాంప్ ఈనెల 11వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి రోజు లో భాగంగా దేశభక్తి గీతాలను చిన్నారులకు నేర్పించారు. చిన్నారులచే కోలాటం, జానపదం వంటి నృత్యాలు ప్రదర్శించారు. అడ్వకేట్ ఝాన్సీ ఫోక్సో చట్టం గురించి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై చిన్నారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె ప్రశ్నలకు ఉత్తమ సమాధానాలు చెప్పిన వారికి బహుమతులు అందించారు. అనంతరం క్రాఫ్ట్ లో భాగంగా చిన్నారులకు ఉపాధ్యాయులు అనంతలక్ష్మి, చిట్టితల్లి రంగుల పేపర్లతో బొమ్మల తయారీ నేర్పించారు. కాశి రవీంద్ర మాస్టారు జనరల్ నాలెడ్జ్ (జీ. కె.) కు సంబంధించి కరెంట్ అఫైర్స్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



తాళ్లరేవు లయన్స్ క్లబ్ ప్రతినిధి బిళ్ళకుర్తి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గంజా సూరిబాబు, బీమాబాయి మహిళా మండలి డైరెక్టర్ వాసంశెట్టి నందివర్ధన, పల్లె సిరి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మురళీధర్, యుటిఎఫ్ మండల అధ్యక్షులు తాతారావు, పంతగడ సూర్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు, ఎండియూడబ్ల్యూఏ అధ్యక్షులు కన్నీడి వెంకటరమణ, హిందీ ఉపాధ్యాయులు తణుకు రాంబాబు, చిల్డ్రన్స్ క్లబ్ ప్రతినిధులు ఈశ్వరి బాయి, నాని, శ్రీనివాస్, కృష్ణ, ఆనంద్, ప్రజా సంఘాల నాయకులు ఈశ్వరరావు , రాజబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉత్తమ నాటకంగా ఎంపికైన"ఇది అతని సంతకం"







భట్టిప్రోలు నివాస్ న్యూస్ ప్రతినిధి మండలంలోని పల్లెకోన గ్రామంలో పరుచూరి రఘుబాబు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరుచూరి రఘుబాబు స్మారక 35వ జాతీయ(2025) నాటకోత్సవాలు ఏప్రిల్ నెల 27వ తేదీ నుండి మే 1వ తేదీ వరకు నిర్వహించారు. ఇందులో నాటక విభాగంలో ఉత్తమ ప్రదర్శనగా "ఇది అతని సంతకం" నాటకం ప్రథమ బహుమతినిసాధించింది. ఉత్తమ ద్వితీయ ప్రదర్శనగా "అన్నదాత"ఉత్తమ దర్శకత్వం ఇది అతని సంతకం నాటకానికి లభించింది. ఉత్తమరచన,ఉత్తమ నటుడు ఇది అతని సంతకం నాటకానికి లభించగా ఉత్తమ నటి 27వ మైలురాయి లో నటించిన వైదేహి పాత్రధారి సురభి ప్రభావతికి లభించింది. ఉత్తమ ప్రతినాయకుడిగా అన్నదాత నాటకంలో మేస్త్రి పాత్రధారి కొల్లా రాధాకృష్ణ దక్కించుకున్నారు. ఉత్తమ క్యారెక్టర్ యాక్టర్ గా అన్నదాత నాటకంలోని రాఘవయ్య పాత్రధారి భుజంగరావును వరించింది. ఉత్తమ సహాయానటుని 27వ మైలురాయిలో నటించిన పవన్ కుమార్ కు లభించింది. ఉత్తమ హాస్యానటునిగ అన్నదాత లో బుచ్చియ్య పాత్ర దారి తిరుమలకు లబించిది. ఉత్తమ ఆహార్యం హరిలో రంగ హరి లోని సురభి రాఘవకు దక్కింది. ఉత్తమ సంగీతం ఇది అతని సంతకం లోని లీలా మోహన్ కు, ఉత్తమ రంగాలంకరణ కు హరిలోరంగ హరి నాటకానికి,ప్రత్యేక బహుమతి మంత్ర నగరి లోని నవీన్ పాత్రధారి అనిల్ కుమార్ కు,మరో ప్రత్యేక బహుమతి 27వ మైలురాయిలోని సూరిగాడు పాత్రధారి ఆర్ వాసు కు లభించాయి.

నాటికలువిభాగంలో : ఉత్తమ నాటికగ మహాప్రస్థానం,ఉత్తమ ద్వితీయ ప్రదర్శనగా జనరల్ బోగీలు,ఉత్తమ దర్శకత్వం మహాప్రస్థానం,ఉత్తమ రచన జనరల్ బోగీలు, ఉత్తమ నటుడు జనరల్ బోగీలోని గోకరాజు విజయ్, ఉత్తమ నటి జనరల్ బోగీలోని సురభి ప్రభావతి,ఉత్తమ ప్రతినాయకుడిగా చిగురు మేఘంలోని కే సరిత,ఉత్తమ సహాయ నటి చిరుమేఘంలోని నరసమ్మ పాత్రధారి బి నాగరాణి,ఉత్తమ సహాయ నటుడిగా మహాప్రస్థానంలోని సింహాద్రి పాత్రధారి బి నరేష్,ఉత్తమ హాస్యనటుడిగా విడాకులు కావాలి నాటికలోని గంగోత్రి సాయి,ఉత్తమ ఆహార్యం ద్వారా బంధాల చంద్రయ్య నాయుడులోని పీవీ సత్యనారాయణ, ఉత్తమ సంగీతం మహాప్రస్థానంలోని నాగరాజుకు,ఉత్తమ రంగాలంకరణ పి దీపక్ ప్రత్యేక బహుమతి ద్వారా బంధాల చంద్రయ్య నాయుడు కృష్ణ హితేష్ కు దక్కాయి. ప్రత్యేక బహుమతి హక్కు నాటికలో ని సతీష్ కు మరో ప్రత్యేక బహుమతి విడాకులు కావాలి లోని జి వసంత యామినికి లభించాయి. విజేతలకు వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు,పరుచూరి వెంకటేశ్వరరావు,సినీనట పిశివపార్వతి, తదితరులునటీ,నటులకు బహుమతులు అందించారు.

# వైసీపీ ప్రభుత్వ హయంలో జరిగిన ప్రమాదాలు కూడా రాజకీయ హత్యలేనా ? : గంటా

ఎంవిపి కాలనీ (విశాఖ)నివాస్ న్యూస్ ప్రతినిధి చందనోత్సవంలో సింహాచలం కొండపై గోడ కూలిన సంఘటనలో మరణాలు రాజకీయ హత్యలైతే.. వైసీపీ హయంలో జరిగిన ప్రమాదాల్లో చోటు చేసుకున్న మరణాలు కూడా రాజకీయ హత్యలేనా అని గంటా ప్రశ్నించారు శుక్రవారం ఉదయం ఎంవిపి కాలనీలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఫార్మా కంపెనీలు ఇచ్చే నష్ట పరిహారంతో చందనోత్సవం గోడ కూలిన ఘటన పరిహారాన్ని పోల్చడం సరికాదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎసెన్షియా ఫార్మా, సినర్జీ యాక్టివ్ కంపెనీ ప్రమాదాల్లో మఅతులకు రూ. కోటి చొప్పున పరిహారాన్ని అందించాం. వైసీపీ అధికారంలో ఉండగా ఆక్సిజన్ అందక రుయా ఆస్పత్రిలో 11 మందికి.. దేవీపట్నం బోట్ ప్రమాదంలో 12 మందికి.. అన్నమయ్య ఆనకట్ట గేట్లు కూలి 39 మందికి రూ.10 లక్షల చొప్పున మాత్రమే వైసీపీ ప్రభుత్వం పరిహారాన్ని అందించిన విషయాన్ని ఆ పార్టీ నాయకులు గుర్తు చేసుకోవాలి. బాధ్యత గల రాజకీయ పార్టీగా వైసీపీ నాయకులు నిర్మాణాత్మక సలహాలు ఇవ్వాల్సి ఉండగా.. సున్నితమైన చందనోత్సవం దుర్ఘటనను కూడా రాజకీయ లబ్ధికి వాడుకోవడం ఆ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శమన్నారు . రూ. 25 లక్షల పరిహారం తీసుకున్న మృతుల కుటుంబీకులకు వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.75 లక్షల బ్యాలెన్స్ ఇస్తామని బాధితులను బాధ పెట్టేలా జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం సరికాదని మొన్నటి ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకు పరిమితమై ఘోర ప్రభావాన్ని మూటగట్టుకున్న వైసీపీ త్వరలో అంతర్ధానమైపోయే పార్టీ. జగన్మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తారని పగటి కలలు కంటున్నారు. సింహాచలం కొండపై



గోడ కూలిన ప్రాంతం గ్రామ బలిహరణం ఆవల ఉన్నప్పటికీ.. యాత్రికుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని వైదిక సంప్రదాయం ప్రకారం అవసరమైన అన్ని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శాంతి హెూమం కూడా చేయనున్నారు. సంప్రోక్షణ చేయలేదు, శుద్ధి చేయలేదు, అని వైసీపీ నాయకులు ప్రకటనలు చేసి భక్తులను అయోమయానికి గురి చేయవద్దు. దేవాలయాల పట్ల.. హిందూ సంప్రదాయాల పట్ల జగన్మోహన్ రెడ్డి తీరు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ప్రసాద స్వీకరణ.. అక్షింతల విషయంలో ఆయన వైఖరిని అందరూ చూశారు.

# సుహానా సో క్యూట్ అనిపిస్తోందిగా!



సుహానా ఖాన్ సోషల్ మీడియా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు నెట్టింట మహా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలతో కుర్రాళ్లలో కాకలు పుట్టిస్తుంది. ఎలాంటి పోటోలు నెట్టింట వైరల్ అవుతాయో సుహానాకి బాగా తెలుసని ఎన్నోసార్లు రుజువు చేసింది. హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వకముందే అంతకు మించిన ఫాలోయింగ్ ని సంపాదించుకుంది. కురచ దుస్తులే కాదు..సమయం వస్తే చీర కట్టి మరీ ఆకర్షించుకుంటానని మరోసారి అమ్మడు నిరూపించింది. ఇదిగో ఇక్కడ అందమైన చీరకట్టుకుని క్యామ్ కి ఇచ్చిన ఫోజులిప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. ఇందులో సుహానా క్రీమ్ కలర్ పలుచని సారీ..మ్యాచింగ్ షోల్డర్ లెస్ బ్లౌజు ధరించింది. చెవులకు గ్రీన్ కలర్ దిద్దులు.. అందమైన హెయిర్ స్టైల్ లో సుహానా మరింత ఆకర్షణీయంగా కనిపిస్తుంది. సారీ ధరించినా సుహానా ఇంకా 20 ఏళ్ల అమ్మాయిలాగే కనిపిస్తుంది. పాల నురుగుల సౌందర్యం...సన్నని ఆ శరీర రూపం అన్ని సుహానాని మరింత అందంగా ప్రోజెక్ట్ చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. సుహానాని ఇలా చూసి కొన్ని హృదయాలు తట్టుకోలేకపోతున్నాయి. సుహానా సో క్యూట్ అంటూ కామెంట్లు పెట్టిస్తున్నాయి. లుక్స్ గార్జియస్...బ్యూటీఫుల్..అంటూ అభిమానులు తమ మనసులో భావాల్ని బయటకు తీస్తున్నారు. ఇక బాద్ షా వారసురాలు ది అర్జీస్ తో సుహానా ఖాన్ బాలీవుడ్లో తెరంగేట్రం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇదే సినిమాతో చాలా మంది వారసులు ఎంట్రీ ఇస్తున్నారు. వాళ్లతో పాటు సుహానాని షారుక్ లాంచ్ చేస్తున్నారు. మరి అమ్మడి స్క్రీన్ ప్రజెన్స్ ఎలా ఉంటుందన్నిది చూడాలి. షారుక్ వారసత్వాన్ని కొనసాగించాల్సిన బాధ్యత కూడా సుహనా ఖాన్ పైనే ఉంది. తనయుడు ఆర్యన్ ఖాన్ దర్శకుడిగా రాణించాలని చూస్తున్నాడు. ఇప్పటికే ఆరకమైన ప్రయత్నాలు మొదలు పెట్టాడు.

# మరోసారి గొప్ప మనస్సును చాటుకున్న సూపర్ స్టార్..!

టాలీవుడ్ లోని టాప్ స్టార్స్ లో సూపర్ స్టార్ మహేష్ బాబు ఒకరు. నెంబర్ వన్ రేసులో మహేష్ బాబు ఎప్పుడో చేరిపోయాడు. గత కొన్నేళ్లుగా మహేష్ బాబు వరుస హిట్లతో దూసుకెళుతూ బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతున్నాడు. 'భరత్ అనే నేను'.. 'మహర్షి'.. 'సరిలేరు నీకెవ్వరు' సినిమాలతో మహేష్ బాబు హ్యాట్రిక్ విజయాలను సొంతం చేసుకున్నాడు. ఈ ఏడాది 'సర్కారు వారి పాట'తో మరో సాలీడ్ హిట్ అందుకున్నాడు. ఈ సినిమాలో మహేష్ బాబును దర్శకుడు పర్శురాం సరికొత్త లుక్కులో చూపించారు. రోజురోజుకీ మహేష్ బాబు అందం పెరగడమే గానీ తగ్గదు అన్నట్లుగా ఈ మూవీలో ఆయన కన్పించారు. మహేష్ కు జోడీగా 'మహానటి' కీర్తి సురేష్ నటించింది. వీరిద్దరి కాంబినేషన్లో తొలిసారి వచ్చిన సినిమానే బాక్సాఫీస్ ను షేక్ చేసింది. దీంతో అటూ కీర్తి ఫ్యాన్స్.. ఇటూ మహేష్ ఫ్యాన్స్ సంబరాల్లో మునిగిపోయారు. ఈ మూవీ తర్వాత దర్శకుడు త్రివిక్రమ్ తో కలిసి 'ఎస్ఎస్ఎంబీ28' సినిమాను చేస్తున్నాడు. ఈ సినిమాను 2023 ఏప్రిల్ 28న విడుదల చేయనున్నట్లు మూవీ మేకర్స్ ప్రకటించారు. ఇకపోతే మహేష్ బాబు తన సంపాదనలో కొంత మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. ఇప్పటికే అనేక మంది చిన్నారులకు మహేష్ బాబు ఫౌండేషన్ ద్వారా ఆపరేషన్లు చేయించి వారందరికీ కొత్త జీవితాన్ని ప్రసాదించారు. దీంతోపాటు తాను గతంలో దత్తత తీసుకున్న బుర్రిపాలెం గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించారు. తాజాగా మరోసారి మహేష్ బాబు తన గొప్ప మనస్సును చాటుకున్నారు. బుర్రిపాలెం గ్రామంలోని సర్కారు బడిలో డిజిటల్ లెర్నింగ్ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మహేష్ బాబు ఫౌండేషన్ సహాయం



అందించింది. ఈ విషయాన్ని బుర్రిపాలెం పాఠశాలకు చెందిన ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు సోషల్ మీడియా ద్వారా పంచుకొని మహేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. సోషల్ మీడియా ద్వారా ఈ న్యూస్ తెలుసుకున్న అభిమానులు తమ హీరో చేసిన పనికి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నెటిజన్లు సైతం మహేష్ బాబు నిజంగా సూపరహే అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. దీంతో ఈ ట్వీట్ కాస్త నెట్టింట్లో వైరల్ గా మారింది.

# బేబీ నెక్స్ట్ స్టెప్ ఏంటి..?

షార్ట్ ఫిలిమ్స్ తో మెప్పించిన వైష్ణవి చైతన్య ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ వచ్చింది. బేబీ సినిమాతో అమ్మడు లీడ్ రోల్ ఛాన్స్ అందుకోగా అది కాస్త సూపర్ హిట్ అయ్యింది. బేబీ హిట్ పడటంతో వైష్ణవికి వరుస ఛాన్స్ లు వచ్చాయి. ఆశీష్ తో లవ్ మీ సినిమా చేసిన అమ్మడు ఆ సినిమా ఫెయిల్ అవ్వడంతో కాస్త కంగారు పడింది. ఐతే సిద్ధుతో జాక్ సినిమా ఒడ్డున పడేస్తుందని భావించగా అది కూడా తుస్సుమన్నది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో తెరకెక్కిన జాక్ సినిమా ఎలా వచ్చిందో అలానే వెళ్లింది. ఈ సినిమాలో హీరోయిన్ గా చేసిన వైష్ణవి చైతన్య మరో ఫెయిల్యూర్ సినిమా తన ఖాతాలో వేసుకుంది. లవ్ మీ సినిమా



పోయినా జాక్ తనను కాపాడుతుందని భావించిన వైష్ణవి చైతన్యకు పెద్ద షాక్ తగిలినట్టు అయ్యింది. వరుసగా రెండు సినిమాలు నిరాశ పరిస్తే ఎంత పెద్ద స్టార్ హీరోయిన్ కైనా ఛాన్స్ లు రావడం కష్టం అలాంటిది వైష్ణవి చైతన్యకు ఇక మీదట అవకాశాలు వస్తాయా లేదా అన్నది చూడాలి. ముఖ్యంగా అమ్మడు ఎలాంటి సినిమా పడితే అలాంటి సినిమా అన్నట్టు కాకుండా పాత్ర ప్రాధాన్యత ఉన్న సినిమాలు చేస్తే బెటర్ అని ఆడియన్స్ భావిస్తున్నారు.

నివాస్ న్యూస్ సినిమా



యషికా ఆనంద్ హాట్ ఇన్ ఎల్లో